సాక్షి అనకాపల్లి

ఆదివారం। 12 ఫిబ్రవరి। 2023



అప్పన్న సన్నిధిలో జస్టిస్ సురేష్‌రెడ్డి

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామిని శనివారం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సురేష్‌రెడ్డి దర్శించుకున్నారు.



రైల్వే స్టేషన్‌లో విదేశీ సిగరెట్లు

విశాఖ: విశాఖ రైల్వేస్టేషన్‌లో రూ.38.90 లక్షల విలువైన విదేశీ సిగరెట్లను కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.



క్షతగాత్రులకు అమర్‌నాథ్ పరామర్శ

విశాఖ: స్టీల్‌ప్లాంట్‌లో జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులను మంత్రి అమర్‌నాథ్ ఆస్పత్రిలో పరామర్శించారు.

ఆయుర్వేదానికి ఆదరణ



అందుబాటులో ఉన్న ఆయుర్వేద మందులు

- కరోనా తర్వాత ప్రజల్లో పెరిగిన నమ్మకం
- ఆయుష్ ఆస్పత్రికి రోగుల తాకిడి
- జిల్లావ్యాప్తంగా అవగాహన, మందుల పంపిణీ

సండే స్పెషల్

దీర్ఘకాలిక ఉపశమనం



ఆరేడు నెలలపాటు విపరీతమైన దగ్గుతో బాధపడ్డాను. ఇంగ్లిష్ మందులు వాడాను. తాత్కాలిక ఉపశమనం తప్ప, శాశ్వత పరిష్కారం దక్కలేదు. ఇటీవల స్థానిక ఎన్టీఆర్ వైద్యాలయంలోని ఆయుర్వేద ఆస్పత్రిలో ట్రీట్‌మెంట్ బాగుందని నా స్నేహితుడొకరు చెప్పగా అక్కడికి వెళ్లాను. వైద్యురాలికి సమస్య వివరించాను. ఉచితంగా మందులు ఇచ్చి పంపారు. కొన్ని రోజుల్లోనే పూర్తిస్థాయిలో దగ్గు నుంచి ఉపశమనం లభించింది.

– కె.కామేశ్వరరావు, అనకాపల్లి

అనకాపల్లి టౌన్: ఆయుర్వేదం.. కోవిడ్ మహమ్మారి విజృంభణలో ప్రజలు మరింతగా ఆదరించిన వైద్య విధానం. వ్యాధి లక్షణాలపై కాకుండా .. వ్యాధి నిరోధక శక్తిని పెంచి, మృత్యు ప్రమాదాన్ని దూరం చేయడంలో ఇది ఎంతగానో ఉపయోగపడింది. ప్రపంచంలోనే అత్యంత పురాతన వైద్య విధానమైన ఆయుర్వేదంపై ప్రజల్లో మళ్లీ ఆదరణ పెరుగుతోంది. ఇందుకు స్థానిక ఎన్టీఆర్ వైద్యాలయంలోని ఒక భవనంలో ఏర్పాటైన ఆయుర్వేద ఆస్పత్రికి రోజురోజుకూ పెరుగుతోన్న రోగుల తాకిడే నిదర్శనం. ఆధునిక వైద్యానికి లొంగని కొన్ని రకాలైన దీర్ఘకాలిక వ్యాధులు, మొండి వ్యాధులకు సైతం ఆయుర్వేదంలో చక్కని చికిత్స ఉంది. చ్యవన్‌ప్రాశ లేహ్యం, అగస్త్య హరిత లేహ్యం, శంషమన వటి, ఆయుష్-64లు రోగ నిరోధక శక్తిని పెంచడంతోపాటు, దీర్ఘకాలిక వ్యాధులు దరిచేరకుండా చేయడంలో ఎంతగానో ఉపయోగపడుతున్నాయి.



అనకాపల్లిలో ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల

కరోనా కట్టడిలో..

కరోనా తొలి దశ నుంచీ ఆయుర్వేదం చాలా మంది రోగులకు ఎంతగానో ఉపయోగపడిందని ఎన్టీఆర్ ఆస్పత్రి ఆయుర్వేద విభాగం వైద్యాధికారి డాక్టర్ కె.లావణ్య చెప్పారు. సంప్రదాయ వైద్యానికి ఆదరణ పెరుగుతోందని ఆమె తెలిపారు. గతంలో రోజుకు 10 మంది రోగులు కూడా ఆస్పత్రికి వచ్చేవారు కాదని ప్రస్తుతం సగటున రోజుకు 40 నుంచి 50మంది రోగులు వస్తున్నారని చెప్పారు. కరోనా రెండో దశ బీభత్సంలో ఆయుష్-64, తిప్పతీగతో తయారు చేసిన శంషమన వటి, అగస్త్య హరిత లేహ్యంతో వ్యాధి తీవ్రతను తప్పించడంతోపాటు, వైరస్ ఊపిరితిత్తుల వరకు చేరకుండా ఉపయోగపడిందని ఆమె వివరించారు.

ఆయుర్వేద ఆస్పత్రుల విస్తరణ

అనకాపల్లి జిల్లా పరిధిలో ఎన్టీఆర్ వైద్యాలయంలోని ఆయుర్వేద విభాగం కేంద్రంగా హరిపాలెం, పరవాడ, యలమంచిలి, వెంపాడు, కొరుప్రోలు, కన్నూరుపాలెం, గవరపాలెం, సర్వసిద్ధి, కొత్తకోటలో ఆయుర్వేద ఆస్పత్రుల్ని ఆయుష్ యంత్రాంగం నిర్వహిస్తోంది. బీపీ, సుగర్, ఆయాసం ఊపిరితిత్తులు, కాళ్లు, కీళ్లనొప్పులు, వాత, పిత్త తదితర రోగాలకు అవసరమైన మందుల్ని అందిస్తున్నారు. ప్రస్తుతం గ్రామాల్లో తిరిగి స్థానికులకు, పాఠశాలల్లో విద్యార్థులకు వ్యాధినిరోధక శక్తిని పెంచే మందుల్ని ఉచితంగా అందిస్తున్నారు.

ప్రజల ఆలోచన మారింది



నేటి సమాజంలో మానవుని జీవనశైలి మారింది. కరోనా వంటి విపత్తుల్లో ఆయుర్వేదంపై ప్రజలకు నమ్మకం బాగా పెరిగింది. మందుల పట్ల అవగాహన కూడా పెంచుకున్నారు. జిల్లా వ్యాప్తంగా ఆయుర్వేదంపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నాం. వైద్యాలయంలో వివిధ రకాలైన వ్యాధులకు ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నాం.

– కె.లావణ్య, ఆయుర్వేద విభాగం వైద్యాధికారి, ఎన్టీఆర్ ఆస్పత్రి

ప్రాచీన వైద్యం.. పరమౌషధం

- పంచకర్మ థెరపీతో దీర్ఘకాలిక రోగాల నుంచి ఉపశమనం

నమ్మలేకపోతున్నా..



నా వయస్సు 62 సంవత్సరాలు. కాళ్లు కదపలేని విధంగా నొప్పులు వచ్చేవి. అల్లోపతి మందులు ఎన్ని వాడినా తగ్గుముఖం పట్టలేదు. పంచకర్మ వైద్యం ప్రారంభించారని తెలుసుకుని కొరుప్రోలు స్పెషాలిటీ వెల్‌నెస్ సెంటర్‌కి వచ్చాను. అయిదు రోజుల చికిత్స అనంతరం నా అంతట నేనే లేచి నడుస్తున్నాను. ఇది నాకు పునర్జన్మలా అనిపించింది.

- పి.మణి, పంచకర్మ థెరపీతో ఉపశమనం పొందిన మహిళ, అడ్డురోడ్డు

ఎస్.రాయవరం: కొరుప్రోలు ప్రభుత్వ ఆయుర్వేదిక్ వైద్యశాలలో అందుబాటులోకి వచ్చిన పంచకర్మ థెరపీ చికిత్స సత్ఫలితాలను ఇస్తోంది. ప్రకృతి వైద్య విధానాన్ని ఉమ్మడి విశాఖ జిల్లాలో ఈ వెల్‌నెస్ సెంటర్‌లో మాత్రమే ప్రవేశపెట్టారు. ఈ థెరపీతో దీర్ఘకాలిక వ్యాధుల నుంచి రోగులకు చక్కని ఉపశమనం కలుగుతోంది. ప్రైవేటు ప్రకృతి చికిత్సాలయాల్లో రూ.15 వేల నుంచి లక్షకు పైగా ఖర్చు చేయాల్సిన వైద్యం ఇక్కడ ఉచితం లభించడంతో రోగులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రయోగాత్మకంగా కొరుప్రోలును ఎంపిక చేసుకొని స్పెషాలిటీ వెల్‌నెస్ పేరుతో గత ఏడాది ఆగస్టు 15న ఇక్కడ కేంద్రాన్ని ప్రారంభించింది. కీళ్ల నొప్పులు, వెన్నునొప్పి, జాయింట్ పెయిన్స్, తలనొప్పి, సోరియాసిస్ వంటి సమస్యలకు పంచకర్మ థెరపీ ద్వారా సంపూర్ణ చికిత్స అందుతోంది. చికిత్స ప్రారంభించిన అయిదు రోజుల్లోనే రోగిలో పూర్తిగా మార్పు వచ్చి, నొప్పుల నంచి ఉపశమనం కలుగుతోందని చెబుతున్నారు.

పంచకర్మ థెరపీ అంటే..

అయిదు కర్మలతో జరిపే చికిత్సనే పంచకర్మ థెరపీ అంటున్నారు.

వమన కర్మ: ఔషధాలతో కడుపులో దోషాన్ని వాంతి ద్వారా బయటకు తీస్తారు. ఈ పద్ధతిని సోరియాసిస్ తదితర వ్యాధులు నయం చేయడానికి ఉపయోగిస్తారు.

విరేచన కర్మ: ఔషధాలతో విరేచనమయ్యేలా చేస్తారు. వాత వ్యాధులు, పక్షవాతం, ఆమవాతం మొదలైన సమస్యలను నయం చేస్తారు.

వస్తి కర్మ: లిక్విడ్ ఆయిల్ ఉపయోగించి ఎనిమా చేస్తారు. దీనిని అన్ని రకాల వ్యాధు లకు ఉపయోగిస్తారు.



జలగతో రక్తమోక్షణం

నస్య కర్మ: ఔషధాలను ముక్కు రంధ్రాల ద్వారా పంపి ఊర్ధ్వగత రోగాలను నయం చేస్తారు.

రక్త మోక్షణం: సూదుల ద్వారా, జలగల ద్వారా చెడు రక్తాన్ని బయటకు తీస్తారు. వీటితోపాటు ఆవిరి పెట్టడం ద్వారా నాడీ స్వేదం, పిండ స్వేదం, బాష్ప స్వేదం విధానాలను అమలుచేస్తారు.



శిరోధార కర్మ చికిత్స చేస్తున్న డాక్టర్ సుజాత



పంచకర్మ థెరపీలో భాగంగా ఆవిరి పడుతున్న దృశ్యం

ఆయుర్వేదంతో రోగాలు దూరం

ఈ స్పెషాలిటీ వెల్‌నెస్ సెంటర్‌లో పంచకర్మ థెరపీ చేసేందుకు వైద్యులతోపాటు ప్రాక్టీషనర్, యోగా శిక్షకులు ఉంటారు. వ్యాధులను దూరం చేసేందుకు ఆయుర్వేదం, ప్రకృతి వైద్యం చక్కని సాధనాలు. జీవన విధానంలో మార్పు వచ్చింది. ఆరోగ్యకరమైన ఆహారం లభించని దుస్థితి. చిన్న వయస్సులోనే అనేక రోగాలు చుట్టుముడుతున్నాయి. ఈ వైద్యం చేయించుకుని జాగ్రత్తలు పాటిస్తే సంపూర్ణ ఉపశమనం కలుగుతోంది.

-పి.సుజాత, వైద్యాధికారి, కొరుప్రోలు, స్పెషాలిటీ వెల్‌నెస్ కేంద్రం

న్యూస్‌రీల్

శివరాత్రికి ప్రత్యేక బస్సులు

అనకాపల్లి టౌన్: మహాశివరాత్రిని పురస్కరించుకుని కళ్యాణపులోవ, పుణ్యగిరికి ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు ప్రజారవాణాశాఖ (ఆర్టీసీ) జిల్లా అధికారి కె.పద్మావతి తెలిపారు. తన కార్యాలయంలో శనివారం విలేకరులతో ఆమె మాట్లాడారు. అనకాపల్లి, నర్సీపట్నం డిపోల నుంచి ఈనెల 18న కళ్యాణపులోవకు సాయంత్రం నుంచి 45 ప్రత్యేక బస్సులు, 19న తెల్లవారుజాము నుంచి పుణ్యగిరికి 10 ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు ఆమె చెప్పారు. భక్తుల సౌకర్యార్థం సాధారణ టికెట్‌తో ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశామన్నారు. అనకాపల్లి, చోడవరం, నర్సీపట్నం, పాడేరు డిపో బస్‌స్టేషన్లలో అద్దె ప్రాతిపదికన 33 సంవత్సరాలు (పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్) లీజుకు ఇచ్చేందుకు ఈనెల 14న అనకాపల్లిలోని తమ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు వ్యాపారులకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ ఎస్.సుజాత, ట్రాఫిక్ మేనేజర్ రవిచంద్ర పాల్గొన్నారు.

ఇన్‌చార్జి డీఈవో వెంకట లక్ష్మమ్మ



సాక్షి, అనకాపల్లి: జిల్లా ఇన్‌చార్జి విద్యాశాఖాధికారిగా వెంకట లక్ష్మమ్మ నియమితులయ్యారు. ఆమె ప్రస్తుతం సీఎస్ఈ డిప్యూటీ డైరెక్టర్ (అకడమిక్)గా పనిచేస్తున్నారు. శనివారం విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ ఈమేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం అనకాపల్లి ఇన్‌చార్జి డీఈవోగా పనిచేస్తున్న లింగేశ్వర్‌రెడ్డి ఇకపై విజయనగరం డీఈవోగా కొనసాగుతారు.

స్త్రీ విద్యను ప్రోత్సహించిన మహనీయుడు



సమావేశంలో మాట్లాడుతున్న సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ చలమేశ్వర్

- సదాశివరావు శతజయంతి సభలో జస్టిస్ చలమేశ్వర్

ఎంవీపీకాలనీ: స్త్రీ విద్యను ప్రోత్సహించిన మహనీయుడిగా డాక్టర్ సదాశివరావు నిలిచారని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ చలమేశ్వర్ అన్నారు. లోక్‌నాయక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గుంటూరుకు చెందిన ప్రజా వైద్యుడు డాక్టర్ కాసరనేని సదాశివరావు శతజయంతి ఉత్సవాన్ని నిర్వహించారు. ఏయూలోని హిందీ భవన్ వేదికగా జరిగిన శనివారం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజా వైద్యానికే సదాశివరావు తన జీవితాన్ని అంకితం చేశారన్నారు. సమాజం పట్ల, ప్రజల పట్ల బాధ్యత కలిగిన సదాశివరావు వంటి వ్యక్తులు రాజకీయాల్లో రాణించకపోవడం ప్రజలకే నష్టమన్నారు. తాత్కాలిక తాయిలాలకు ఓటర్లు ఆశపడటం దేశంలో పరిపాటి అయిపోయిందన్నారు. దీర్ఘకాలంలో ప్రజలు వారికి ఏమీ కావాలో ఆలోచించే ధోరణి కొరవడుతోందన్నారు. సమాజ అభివృద్ధికి ఇది మంచిది కాదన్నారు. పద్మభూషణ్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, మాజీ ఎమ్మెల్యే రెహమాన్, ఏఎన్‌యూ మాజీ వీసీ ఆచార్య బాలమోహన్‌దాస్ పాల్గొన్నారు.

సైకిల్‌పై అరుణాచలానికి..



సైకిల్ యాత్ర చేస్తున్న సూరిబాబు

అచ్యుతాపురం (అనకాపల్లి): హరిపాలేనికి చెందిన కాంగ్రేగుల సూరిబాబు సింహాచలం నుంచి అరుణాచలానికి శనివారం సైకిల్ యాత్రను ప్రారంభించారు. హరిపాలెం కొండపై నిత్యం శివ పూజలో నిమగ్నమై ఉండే సూరిబాబు ఇప్పటి వరకూ తిరుపతి, శ్రీశైలం, షిరిడీ, విజయవాడ, భువనేశ్వర్, తమిళనాడులోని పుణ్య క్షేత్రాలకు 17 సార్లు సైకిల్‌పై వెళ్లారు. 18వ యాత్రగా అరుణాచలం వెళుతున్నరు.

జంటలు మళ్లీ ఒక్కటయ్యాయి..



ఒక్కటైన జంటలతో న్యాయమూర్తులు

- లోక్ అదాలత్ ఫలవంతం
- 2,078 కేసులు పరిష్కారం

అనకాపల్లి టౌన్: జాతీయ లోక్ అదాలత్ లక్ష్యం నెరవేరింది. విడిపోవడానికి సిద్ధపడ్డ పలు జంటలకు న్యాయమూర్తులు కౌన్సెలింగ్ నిర్వహించి, మళ్లీ ఒక్కటి చేశారు. రాజీమార్గమే రాజమార్గమని నిరూపించారు. 10వ అదనపు జిల్లా న్యాయమూర్తి ఫణికుమార్ ఆధ్వర్యంలో స్థానిక న్యాయ సముదాయంలో శనివారం జాతీయ లోక్‌అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న 2,078 కేసులు పరిష్కారమైనట్టు చెప్పారు. విడాకులు కోరుతూ పలువురు దంపతులు 2016, 2018 సంవత్సరాల్లో న్యాయస్థానాన్ని ఆశ్రయించారని చెప్పారు. వారిలో తొమ్మిది జంటలకు కౌన్సెలింగ్ నిర్వహించి, రాజీమార్గానికి తీసుకొచ్చామన్నారు. ఐదు జంటలు హాజరుకాగా వారిని ఒక్కటి చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు, కక్షిదారులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

సంగీత అకాడమీ ఏర్పాటుకు కృషి



ఘంటసాలకు నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి తదితరులు



సంగీత కళాకారిణి ముదిగొండ సావిత్రిని సన్మానిస్తున్న ఘంటసాల అసోసియేషన్ సభ్యులు

- ఘంటసాల వర్ధంతి సభలో మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి

యలమంచిలి: ఘంటసాల గానం అజరామరమని మున్సిపల్ చైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి అన్నారు. ఘంటసాల అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఘంటసాల కళామందిరంలో శనివారం ఘంటసాల వెంకటేశ్వరావు 49వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ యలమంచిలిలో సంగీత అకాడమీని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని, స్థానిక ఘంటసాల కళా మందిరాన్ని సరికొత్త హంగులతో అభివృద్ధి చేస్తానని చెప్పారు. తన తండ్రి ఆడారి తులసీరావు ఘంటసాల వెంకటేశ్వరావు అభిమాని అని తెలిపారు. ఎందరికో ఉచితంగా సంగీతం నేర్పించిన ముదిగొండ సావిత్రమ్మను ఘనంగా సన్మానించారు. అనంతరం ఉచితంగా శిక్షణ ఇస్తున్న సీనియర్ కళాకారులను సత్కరించా రు. తరువాత సంగీత కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వరావు,అర్రెపు గుప్త, చార్టెడ్ అకౌంటెంట్ బంగారుశెట్టి, ఘంటసాల కల్చరల్ అసోసియేషన్ బృందం సభ్యులు ఆడారి పూరీ జగన్నాథం, రామారావు, గోవిందరావు,గ్రంథాలయాధికారి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులపై వీడియో

కె.కోటపాడు: మండలంలో ఉపాధి నిధులతో జరిగిన అభివృద్ధి పనులపై వీడియో తీసినట్టు చిరంజీవి మీడియా క్రియేషన్ క్రియేటివ్ డైరెక్టర్ అమర్ ప్రసాద్ తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన ఈ నెల 14, 15 తేదీల్లో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ పనులపై ఢిల్లీలో జరగనున్న సమావేశంలో ప్రత్యేకంగా ఐదు నిమిషాల నిడివిగల వీడియోను ప్రదర్శించనున్నట్టు చెప్పారు. గత మూడేళ్లలో ఉపాధి నిధులతో చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలను వీరికి ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్, మండల ఇంజినీరింగ్ అధికారి బాలాజీ అప్పారావు వివరించారు. చౌడువాడ, కె.కోటపాడు, మేడిచర్లలో ఉపాధి నిధులతో చేపట్టిన గ్రామ సచివాలయాలు, సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులను వీడియో తీశారు. ఈ నిర్మాణాల వల్ల కలిగే మేలును ఆయా గ్రామస్తులను అడిగి అమర్ ప్రసాద్ చిత్రీకరించారు. పలు రాష్ట్రాల్లో ఉపాధి నిధులతో జరిగిన లబ్ధిని ఆయా రాష్ట్రాల వారు ప్రధానమంత్రి మోదీ అధ్యక్షతన జరిగే సమావేశంలో ప్రదర్శించనున్నట్టు చెప్పారు.



ఉపాధి పనులను చిత్రీకరిస్తున్న దృశ్యం



అందరికీ అందుబాటులో ఇసుక... పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక...

అనకాపల్లి జిల్లాలో నియోజకవర్గాల వారీగా రీజనబుల్ రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరల వివరాలు ప్రక్కన ప్రకటిస్తున్నాం. జిల్లాలో ఇంతకన్నా ఎక్కువ ధరకు ఎవరైనా మీమీ నియోజకవర్గాల్లో అమ్మితే SEB ఫోన్ నెంబర్ - 94407 96001 కు ఫిర్యాదు చేయండి.. ఎవరైనా ఇంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే 2 లక్షల వరకు జరిమానా, 2 ఏళ్ల జైలు శిక్ష. రెండూ విధిస్తారు. అన్ని రీచ్‌ల వద్ద ఇసుక గరిష్ట అమ్మకపు ధర టన్నుకు రూ. 475/- మాత్రమే...

★ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మరింత తక్కువ ధరకు అందేలా అన్ని ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయి..
★ ఇసుక బ్లాక్ మార్కెటింగ్, ట్రాన్స్ పోర్టర్ల సిండికేట్ లకు చెక్ పెడుతూ ఆన్ లైన్‌లో, ఆఫ్ లైన్ తో పాటు గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా ఇసుక బుకింగ్ మరియు డోర్ డెలివరీ సదుపాయం..
★ www.andhrasand.com ద్వారా ఇసుక ఆన్‌లైన్ లో బుక్ చేసుకునే సదుపాయం కల్పించిన JPVL సంస్థ..
★ అందరికీ అందుబాటు ధరలో నాణ్యమైన ఇసుక పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర	నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
పాయకరావుపేట	రూ. 1,400/-	యలమంచిలి	రూ. 1,155/-
నర్సీపట్నం	రూ.1,400/-	పెందుర్తి	రూ. 1,600/-
మాడుగుల	రూ. 1,600/-	చోడవరం	రూ. 1,400/-
అనకాపల్లి	రూ. 1,400/-		

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 14500

వినియోగదారుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ 97000 09944

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యుత్, అటవీ పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ, గనులు, భూగర్భ వనరుల శాఖామాత్యులు

నూతన దంపతులకు ఆశీర్వచనాలు



విజయసాయిరెడ్డికి వేంకటేశ్వరస్వామి చిత్రపటాన్ని బహూకరిస్తున్న ఎంపీ సత్యవతి దంపతులు, వరుడు యశ్వంత్

అనకాపల్లి టౌన్: ఎంపీ బీవీ సత్యవతి, విష్ణుమూర్తి దంపతుల స్వగృహంలో శనివారం నూతన వధూవరులు యశ్వంత్, స్రవంతిలను వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ పార్టీ నేత విజయసాయిరెడ్డి, డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ ఆశీర్వదించారు. విజయసాయిరెడ్డికి వేంకటేశ్వరస్వామి చిత్రపటాన్ని ఎంపీ సత్యవతి దంపతులు బహూకరించారు. పెందుర్తి ఎమ్మెల్యే అదీప్‌రాజు, పార్టీ అనకాపల్లి పార్లమెంట్ పరిశీలకుడు దాడి రత్నాకర్, కార్పొరేటర్లు, పార్టీ ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

నూకాంబిక మాలధారణకు ప్రత్యేక ఏర్పాట్లు



భూగోళం చుట్టూ శివపార్వతుల అష్టాదశ శక్తి పీఠాల భారీ సెట్



ఏడడుగుల పోతురాజు

అనకాపల్లి టౌన్: నూకాంబిక అమ్మవారి మాలధారణ భక్తులకు ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు పూర్తయ్యాయి. గవరపాలెం అమ్మవారి ఆలయం సమీపంలో వ్యాపారవేత్త కాండ్రేగుల శ్రీరామ్ ఆర్థిక సాయంతో శనివారం ఏర్పాటు చేసిన భూగోళం సెట్టింగ్ ఆకట్టుకుంటోంది. దీని చుట్టూ శివపార్వతుల అష్టాదశ శక్తి పీఠాలు కొలువుదీరగా, విద్యుద్దీపాలంకరణతో కనువిందు చేస్తోంది. ఈ సందర్భంగా నూకాంబిక మాలధారణ సంఘం వ్యవస్థాపకుడు పాలిమేర శ్రీను మాట్లాడుతూ అమ్మవారి మాలధారణ భక్తులు 41 రోజుల పాటు దీక్ష చేస్తారన్నారు. అమ్మవారి జాతర మార్చి 20న నిర్వహిస్తామని, అదేరోజు రాత్రి భారీ అంబల పూజా మహోత్సవం ఉంటుందన్నారు. అష్టాదశ శక్తి పీఠాలు ఎదురుగా ఏడడుగుల పోతురాజు స్వామివారిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సంఘం సభ్యులు సూరిశెట్టి ఉదయ్, ఎస్.శ్రీను, కోలపర్తి శ్రీను, మళ్ల గణేష్, రాజు, పవన్ పాల్గొన్నారు.

'డైట్' కళాశాలకు గ్రీన్ ప్రచార అవార్డు

అనకాపల్లి టౌన్: స్థానిక 'డైట్' కళాశాలకు గ్రీన్‌ప్రచార అవార్డు లభించింది. గ్రీన్ ఇంజినీర్స్ సంస్థ నిర్వహించిన గ్రీన్‌డే -2022 కార్యక్రమంలో 'డైట్' కళాశాల నుంచి 100 మంది సిబ్బంది, విద్యార్థులు పాల్గొని పర్యావరణంపై అవగాహన కల్పించారు. ఇందుకు అవార్డు లభించినట్టు కళాశాల ప్రిన్సిపాల్ చల్లా నర్సింహం శనివారం తెలిపారు. దీంతో కలిపి ఇప్పటి వరకు తమ కళాశాలకు మొత్తం 13 అవార్డులు వచ్చినట్టు ఆయన చెప్పారు.

లారీ ఢీకొట్టి వ్యక్తికి తీవ్ర గాయాలు



ప్రమాదానికి గురైన మోటారు బైక్



సంఘటన స్థలంలో క్షతగాత్రుడు

పాయకరావుపేట : పట్టణ సమీపాన జాతీయ రహదారిపై వై జంక్షన్ వద్ద లారీ ఢీ కొట్టడంతో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడినట్టు ఎస్‌ఐ బి.జోగారావు తెలిపారు. బుచ్చియ్యపేట మండలం, సీతయ్యపేట గ్రామానికి చెందిన పిల్ల రమేష్ అనే వ్యక్తి తన మోటారు సైకిల్‌పై రోడ్డుకి ఎడమ పక్కన (అనకాపల్లి వైపు) ప్రయాణిస్తుండగా, అదే మార్గంలో వెనుకనుంచి అతి వేగంగా ప్రయాణిస్తున్న లారీ ఢీ కొట్టింది. దీంతో రమేష్‌కు కాలు నుజ్జునుజ్జు అయింది. వెంటనే 108 వాహనంలో తుని ఏరియా ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించినట్టు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

ఉత్సాహం ఉరకలు.. జోరుగా పరుగులు

- ప్రారంభమైన 'సాక్షి' ప్రీమియర్ లీగ్ ప్రాంతీయ స్థాయి పోటీలు
- జూనియర్స్, సీనియర్స్ విజేతలు రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత



ఎంవీజీఆర్ కళాశాల, విజయనగరం



సాయిగణపతి పాలిటెక్నిక్, విశాఖపట్నం



శ్రీప్రకాష్ జూనియర్ కళాశాల, తూర్పుగోదావరి



ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల, శ్రీకాకుళం

విశాఖ స్పోర్ట్స్: 'సాక్షి' ప్రీమియర్ లీగ్(ఎస్పీఎల్) క్రికెట్ ప్రాంతీయ స్థాయి పోటీలు శనివారం ఏయూ గోల్డెన్ జూబ్లీ మైదానంలో ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం, తూర్పుగోదావరి ఉమ్మడి జిల్లాల స్థాయిలో జరిగిన పోటీల్లో విజేతలుగా నిలిచిన సీనియర్స్, జూనియర్స్ జట్లు ఈ టోర్నీలో పోటీపడుతున్నాయి. 'సాక్షి' మీడియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించేందుకు ఆదివారం సీనియర్స్ విభాగంలో ఎంవీజీఆర్ కళాశాల(విజయనగరం) జట్టుతో ప్రభుత్వ మెన్ ఆర్ట్స్ కళాశాల(శ్రీకాకుళం) జట్టు తలపడనుంది. జూనియర్స్ విభాగంలో సాయి గణపతి పాలిటెక్నిక్(గిడిజాల) జట్టుతో శ్రీ ప్రకాష్ జూనియర్ కళాశాల(పెద్దాపురం) జట్టు పోటీ పడనుంది.

SAKSHI
SAKSHI DIGITAL
MEDIA GROUP

SPL
SAKSHI PREMIER LEAGUE

ఐదు వికెట్ల తేడాతో..

సీనియర్స్ విభాగంలో జరిగిన తొలి మ్యాచ్‌లో టాస్ ఓడిన ఎస్ఎస్ఆర్ఐటీ కళాశాల(శొంఠ్యాం) జట్టు తొలుత బ్యాటింగ్ చేసి నిర్ణీత 10 ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి 75 పరుగులు చేసింది. ఓపెనర్ సునీల్ 39 పరుగులు చేశాడు. ప్రతిగా ఎంవీజీఆర్ కళాశాల జట్టు(విజయనగరం) రెండు వికె ట్లు కోల్పోయి 8.1 ఓవర్లలోనే విజయలక్ష్యాన్నందుకుంది. ఓపెనర్ రవికుమార్ 38 పరుగులతో నిలిచాడు.

హోరాహోరీ పోరులో..

జూనియర్స్ తొలి మ్యాచ్‌లో సాయి గణపతి పాలిటెక్నిక్ జట్టు తొలుత బ్యాటింగ్ చేసి ఆరు వికెట్లకు 84 పరుగులు చేసింది. నూకేష్(56) ఎనిమిది ఫోర్లతో అర్ధ సెంచరీ చేశాడు. సతీష్, గౌతమ్ రెండేసి వికెట్లు తీశారు. ప్రతిగా ఆర్‌కే జూనియర్ కళాశాల(పార్వతీపురం) జట్టు ఆరు వికెట్లు కోల్పోయి 80 పరుగులే చేయగలిగింది. చిరంజీవి 33, సంజయ్ 23 పరుగులు చేశారు. తేజ, లోకేష్ చెరో వికెట్ తీశారు.

లక్ష్యసాధనలో..

జూనియర్స్ రెండో మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ప్రభుత్వ జూనియర్ కళాశాల(పలాస) ఐదు వికెట్లు కోల్పోయి 91 పరుగులు చేసింది. సాయికృష్ణ 45 పరుగులు చేశాడు. చరణ్‌సాయి రెండు, యశస్వి ఓ వికెట్ తీశారు. ప్రతిగా శ్రీ ప్రకాష్ కళాశాల(పెద్దాపురం) జట్టు ఏడు వికెట్లు కోల్పోయి విజయలక్ష్యాన్నందుకుంది. ఓపెనర్ సూర్య దిలీప్ 47 పరుగులు చేశాడు. వాసు, యుగంధర్ చెరో వికెట్ తీశారు.



అర్ధసెంచరీ చేసిన సాయి యశ్వంత్

అర్ధసెంచరీ తేడాతో..

సీనియర్స్ విభాగం రెండో మ్యాచ్‌లో టాస్ ఓడిన ప్రభుత్వ మెన్ ఆర్ట్స్ కళాశాల(శ్రీకాకుళం) జట్టు నాలుగు వికెట్లకు 121 పరుగులు చేసింది. సా యి యశ్వంత్(60) ఏడు ఫోర్లు, మూడు సిక్సర్లతో అర్ధ సెంచరీ చేయగా షరోన్ 45 పరుగులు చేశాడు. రవికుమార్, వంశీ చెరో వికెట్ తీశారు. ప్రతిగా ఐడియల్ ఇంజినీరింగ్ ఇన్‌స్టిట్యూట్(కాకినాడ) జట్టు మూడు వికెట్లు కోల్పోయి 70 పరుగులే చేసి టోర్నీ నుంచి నిష్క్రమించింది. సూర్య చైతన్య 41 పరుగులు చేశాడు. యశ్వంత్ రెండు వికెట్లు తీశాడు.

వేడినీళ్లు పడి తల్లీకొడుకులకు తీవ్రగాయాలు

గూడెంకొత్తవీధి : వేడి నీళ్లు పడి తల్లీకొడుకుకు తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని మురుగడ్డపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం గెమ్మెలి విజయ(30) కొత కాలంగా మూర్ఛ వ్యాధితో బాధపడుతుంది. శనివారం తన ఇంట్లో వంట పెట్టుకుని వేడినీళ్లు కాస్తుండగా మంటలో పడిపోయింది. అదే సమయంలో ఆమె కుమారుడు లక్కుకు కూడా వేడి నీళ్లు శరీరంపై పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. దీంతో స్థానికులు 108 సాయంతో చింతపల్లి ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వీరి ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.

సండే క్లాసిఫైడ్స్ సాక్షి

Automobiles

VEHICLE FOR WANTED

- Own Board Cars Petrol / Diseal 5 Seats or 7 Seats కార్లు అద్దెకి కావలెను. Model : 2019 to 2023. ఫోన్ : 81436 64468 [V-775153]

Education

- వెటర్నరీ, ఫిషరీ, పౌల్ట్రీ, డైరీ, గోల్డ్ ఎప్రైజర్, ఆయుర్వేద, ఆక్యుపంక్చర్, ఫైర్ & సేఫ్టీ పారామెడికల్ కోర్సులకు అడ్మిషన్లు జరుగుచున్నవి. ఫోన్ : 99639 76632, www.bssve.in [V- 1727]

DISTANCE EDUCATION

- One Sitting : BA, B.Com, B.Sc, MA, M.Com, M.Sc, MBA, Dip, B.Tech, M.Tech, DMLT, X-RAY, ECG Cordiology, Veturnery Operation Theater 100% Job. Ph : 91339 89995 [V- 775043]

HOME TUTIONS

- S.S.Home Tutions LKG - PG SSC / CBSE / ICSE, Inter (IIT / NEET / EAMCET, + 1, +2), Dip & B.Tech (all Bran). Want M/F. Ph : 77998 85853, 83093 58985 [V- 3841]

Real Estate

BUILDING & CONSTRUCTIONS

- మీకున్న స్థలంలో ఇల్లు కట్టించి ఇవ్వబడును. నీళ్ళ బోర్ నుండి గృహప్రవేశం దాకా సీలింగ్ పుట్టి అన్నింటితో కలిపి. ఫోన్ : 97055 85003 [V-5628]

FLAT FOR SALE

- 2 Bed Room gated Community Flat for Resale 1160 Sft, Near Canara Bank, Midhilapuri VUDA Colony Madhurawada. Ph : 88867 28753 [V-1741]
- 1080 Sft, New 2 BHK, N & S/F Flats Behind Spencers Near 'D'Mart, Srinagar, Gajuwaka, for sale. Ready to occupy. Ph : 90102 77992 [V- 1725]
- 2 BHK 1000 Sft, Lift Car Parking. 1 BHK 1000 Sft (700 + 300 Sft Open Area) W/F Recently Renovated @ MVP Colony. Ph : 91820 89704 [V- 10078]
- Tagarapuvalasa : Ready to Occupy 1050 Sft. 2BHK Flats Sale. No GST 33 Lakhs Include Eminities. Peaceful & Healthy Location. RERA Approved Ph : 98667 46418, 99898 61812 [V- 1724]

FLATS FOR SALE
THAGARAPUVALASA
Beside Anits College 1100 Sft., North / South Facing with all Amenities, Possession in 5 months
SBI HOME LOAN AVAILABLE
96664 67474, 91217 30989

FLATS FOR SALE
2 BHK DELUXE FLATS FOR SALE
ONLY WEST FACING
READY TO OCCUPY
P.M.PALEM, Last Bus Stop.
Ph: 9393 389 389

- విశాఖసిటీ, పెందుర్తి పరిధిలో గ్రూప్‌హౌస్ Flats : 26 లక్షల నుండి (2BHK, Lift, Car Parking, Generetor, CC Cemeras) RERA అప్రూవ్డ్. 50 లక్షల నుండి ఇండిపెండెంట్ ఇల్లులు. బిల్డర్ : 99129 18899, 94905 04879 [V-1489]
- 3 BHK East and West facing flats on 5th floor for sale at Yendada. Semi furnished with all amenities Ready to occupy. 9010695599 and 9010694499 [WB-51733]
- 2BHK Deluxe Flat Semi Furnished 900 Sqft. + 60Sqft Car Parking. E/F Ground Floor, Lift, DG and CCTV Available. 4 Years old at Madhura Nagar. Cont : 79787 17120, 94380 13227 [V-1473]
- Two BHK, Two Balcony, Puja Room and Fully Wood Work North Facing Flat for Sale in Pendurthi Behind Police Station 36 Lakhs. (Price Negotiable) Cell Nos: 8919282896, 9000927374. [HA-9202]
- 2 BHK, Flat, MVV Highway Homes, Madhurawada, Next to NH 16. Contact: 8826452478. [WB-52961]
- Madhurawada 1750 Sft Flats P.M.Palem, 1st Bus Stop, Sankitaka College Road, Ready to accupy. Ph: 9440129192, 9615566666. [C-781384]

FOR SALE

- Highway Touch Land for sale. VUDA Approved. Corner plot 328 sq. yd. Polipalle, Tagarapuvalasa, Vizag. Direct Owner 90228 27708 [WB-50240]
- 290 Sq.Yds Plot & House in EP Colony in Vizag is for Sale. Genuine Buyers pl Contact : 09892983134 [WB-53402]

HOUSE FOR SALE

- Duplex Villas For Sale at Anakapalli Near Amal Collage. Anandini Home & "Price" Start From 45 Laks Onwords Including GST. Contact : 70138 77535, 98480 39898. [V-780425]
- 3 ఫ్లోర్ బిల్డింగ్, 167 చ॥గజాల ఇల్లు అమ్మకానికి కలదు.డోర్.నెం. 2-2-22, భద్రం పార్కు ఎదురుగా, సెక్టార్-6, ఎంవిపి కాలనీ. Ph : 89856 89946 [V-776986]
- పెందుర్తి మారుతి షోరూం వెనుక, JCH - సాయిపురం లే అవుట్ 125గ॥ N/S/F లో & 167 గ॥ N/F లో సెల్లార్ + 2BHK క్రొత్త ఇల్లు & స్థలములు అమ్మకం. ఫోన్ : 98853 57879, 98854 49346 [V-2158]

LEASE / WANTED

- ప్రముఖ కార్పొరేట్ విద్యాసంస్థకు 1.25 ఎకరాల స్థలములో 40,000 చ॥ అడుగుల బిల్డింగ్ గాజువాక మరియు మధురవాడ పరిసరాలలో లీజు పద్ధతిలో కట్టి ఇవ్వుటకు ఆసక్తి గల వారు ఈ క్రింది ఫోన్ నెంబరును సంప్రదించగలరు. 91210 01779 [V-10159]

LAND FOR SALE

- విశాఖపట్నం జిల్లా హనుమంతువాక జంక్షన్‌లో కమర్షియల్ ల్యాండ్ 639 చ॥గ॥, దేవాస్థాని పాలెంలో 200 చ॥గ॥ మరియు 330 చ॥గ॥ల ప్లాట్లు, మధురవాడలో 267 చ॥గ॥, నవరద్దిలో 2,180 చ॥గ॥. సంప్ర : 77024 90127 [V- 776979]
- విశాఖలో పరవాడ దీపాంజలినగర్ ఎదురుగా VUDA వెంచర్స్ ఆనుకొని 17 ఎకరాలు భూమి అమ్మకం. నో బ్రోకర్స్. సంప్ర : 96761 96983 [V-1761]

PLOT FOR SALE

- స్టీల్‌ప్లాంట్ - అమ్ముతాపురం రోడ్డులో అప్రూవ్ ప్లాట్స్ డిస్కౌంట్ ఆఫర్‌లో బ్యాంక్ లోన్ సౌకర్యంతో అతి తక్కువ ధరలో అమ్మకమునకు కలవు. ఫోన్ : 63004 40267 [V- 776994]
- భోగాపురం NH-5 కి, 1/2 KM లో VMRDA, AP RERAతో "60x40" B.T రోడ్స్, బ్యాంక్ లోన్స్, స్పాట్ రిజిస్ట్రేషన్‌తో కలవు. ఫోన్ : 99855 43479, 94943 71119 [V- 326]
- మధురవాడ శివశక్తినగర్ లే-అవుట్‌లో Plot No.63, 225 చ॥గ॥ (45x45) North / East Corner స్థలం అమ్మకంనకు కలదు. ఫోన్ : 94403 43476, 94401 59702 [V- 775035]
- తగరపువలస హైవేను ఆనుకొని అవంతి కాలేజీకు 5 కి.మీ దూరంలో చిప్పాద డీసీ లేఅవుట్ పక్కన, గ్రీన్ వ్యాలీ లేఅవుట్(లక్ష్మీవిలాస్ టౌన్‌షిప్)లో 201 Sqy. E/F (55x33') స్థలం అమ్మకానికి కలదు. జి.సుగుణవతి - 99081 38190 [V-10169]
- కె.కోటపాడు దగ్గర్లో తక్షణమే ఇల్లు కట్టుకొనేందుకు వీలుగా 30" అ॥ల రోడ్ & ల్యాండ్ కన్వర్షన్‌తో ఇంటి స్థలం 2,00,000/-లకే మాత్రమే. ఫోన్ : 81797 35533 [V- 2412]
- విశాఖలో పరవాడ ఉడా అప్రూవ్ లే అవుట్‌లో 40ft BT రోడ్లు, డ్రైనేజీ, పార్క్ & విద్యుత్ సౌకర్యంతో 267, 200, 167 చ॥గ॥ ప్లాట్లు రిజిస్ట్రేషన్‌తో చ॥గ॥ రూ.6300/-లకే అమ్మకం. నో బ్రోకర్స్. సంప్ర : 96761 96983 [V-1760]
- భూమాత నూతన వెంచర్స్ తగరపువలస, భోగాపురం, పైడిభీమవరం దగ్గర ప్లాట్లు అందుబాటుధరలో కలవు. ఫ్రీ సైటు విజిట్ కొరకు సంప్ర : M.K. రాజు, సీనియర్ వైస్ ప్రెసిడెంట్, భూమాత గ్రూప్. ఫోన్ : 99852 09038 [V- 1766]
- కొత్తవలసకి అతి చేరువలో గోల్డ్ స్టార్ ఐబు, ఎల్.కోట మెయిన్‌రోడ్డుకి సమీపంలో ఎర్రచందనం ప్లాంటేషన్‌తో ఫామ్ ల్యాండ్స్ అతి తక్కువ ధరలలో అమ్మకం. మంచి ఇన్వెస్ట్‌మెంట్. ఫోన్ : 88970 30313 [V- 10131]
- లంకెలపాలెం జంక్షన్ - గాజువాక రోడ్‌లో హైవే ఫేసింగ్‌లో 485 గజాలు (10 సెంట్లు) హోటల్స్, షాపింగ్ కాంప్లెక్స్ మొదలగు వాటికి కమర్షియల్ స్థలం అమ్మబడును. ఫోన్ : 70139 35467 [V- 10122]
- అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం పాములవాక పట్టాలమ్మగుడి దగ్గరలో 16 సెంట్లులో గల LVR కళ్యాణ మండపం సరసమైన ధరకు అమ్మకం. ✆ : 76589 38362 [R-4823]

SITE FOR SALE
PAKKA COMMERCIAL
236X208=5454 Sq.yards
BUDA-Approved E/F, E.40'
B.T. Service Road and
BOBBILI-PARVATHIPURAM
Highway (Latchayyapeta) N&W.
40' B.T Roads, South Layout Site
Cont: 94406 08732

- నర్సీపట్నం - పెదబొడ్డేపల్లిలో మారుతీ సుజికి షోరూం వెనుక 8½ సెంట్లు స్థలం అమ్మబడును. (కమర్షియల్ కాంప్లెక్స్‌కు అనుకూలం) ✆ : 76589 38362 [R-4822]
- విజయనగరం, నరవ, వెంకటేశ్వర టౌన్‌షిప్ DTCP లేఅవుట్‌లో 202 Sq.yds (N) మరియు సారిక సిరి గార్డెన్స్‌లో 200 Sq.yds (S) అతి తక్కువ ధరలో అమ్మకమునకు కలవు. Cont: 9666191957 [S-1156459]
- 195 Sq.yards North facing Commercial Vuda Plot on 100 feet double road at Kommadi Junction Madhurawada. Ph: 9849688299 [HA-10098]
- 200sq.yards Plot for Sale in sqy.no 177 LP No 38/39 at Parade sipalem in Madhurawada, Visakhapatnam Contact :7893622095 [HA-9172]
- హైదరాబాద్, ఇబ్రహీంపట్నం-జనహర్ష డ్రీమ్ సిటీ- 1 & 2 లోని ప్లాట్లు అమ్మబడును. మరియు కొనబడును. సంప్ర: 9247266234, 8886972345 [H-793508]

కమర్షియల్ స్థలం అమ్మకం

- MSME గ్రీన్ పార్క్స్ (Opp) 3 యు॥ల కమర్షియల్ స్థలం. S. కోట, బొడ్డవరలో 900 యు॥ JSW / MSME గ్రీన్ పార్క్స్ సైట్ (Opp). NH-516E కి ఆనుకొని 3 యు॥ల డిజేఫామ్స్ కొబ్బరితోట 4 రోడ్లతో (రిసార్ట్, లే అవుట్, షాపింగ్ కా॥, కళ్యాణమండపం, పెట్రోల్ బంకులకు అనుకూలం) @ 10 CR PA నెగోషియబుల్ డైరెక్ట్ పార్టీ సంప్రదించండి. ఫోన్ : 87126 57272 [V- 1726]

WANTED SITES

- షీలానగర్ నుండి కూర్మన్నపాలెం వరకు డెవలప్‌మెంట్ సైట్స్ కావలెను. ఉడా & ప్రైవేట్ సైట్స్ క్లియర్ టైటిల్ కలిగియుండాలి. ఫోన్ : 81213 99496 [V- 2140]

Services

ASTROLOGY

- ICAS వైజాగ్, జ్యోతిష్యం, వాస్తు, హస్తరేఖ, నాడీ జ్యోతిష్యం సర్టిఫైడ్ డిప్లమో కోర్సులు, ఆన్‌లైన్ / ఆఫ్‌లైన్ అడ్మిషన్లు జరుగుచున్నవి. క్లాసులు ప్రతీ శని, ఆదివారాలలో గాయిత్రి కాలేజ్, ద్వారకానగర్, అమర్‌కాన్వెంట్ స్కూల్, NAD కొత్తరోడ్. ఫోన్ : 99666 66659, 94413 89808. www.icasindia.org [V- 7324]

BUSINESS SERVICES

- Wise Consultants Offers 100 + Financial Products (Credit Cards, Investment), Mutual Funds, Real Estate, Professional, Analytical Advice on Primary / Secondary Deals Property Development Rent / Lease, Jobs. Call / Whatsapp : 89859 09777 [V- 2471]

BUSINESS OFFER

- Invest in Trading with small amount and get daily returns, 100% security. Ph: 8317689472 [H-787438]
- పర్మినెంట్ బిజినెస్ పార్ట్‌టైమ్ పెట్టుబడిలోనే లైఫ్ టైమ్ మాస్టర్ ఫ్రాంచైజీ లీడింగ్ మల్టీ బిజినెస్ డైలీ సపోర్టు+ట్రైనింగ్+మంచి భవిష్యత్తు + ఆదాయం +15 సం॥ల అనుభవం. ఫోన్ : 9908743603 [HA-5600]

CATERING SERVICES

- ప్రభు కుకింగ్ & కేటరింగ్స్ (స్థాపితం 1993) : మీ వివాహాది శుభకార్యములకు, ఇతర అన్ని రకముల ఫంక్షన్‌లకు వెజ్ & నాన్-వెజ్ క్యాటరింగ్ చేయబడును. N.Raju : ఫోన్ : 98663 45299, 90632 45299, YSR : 98493 05985 [V-1708]

GOLD LOANS

- లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 4060]

MARRIAGE SERVICE

- హిందువులలో అన్ని కులముల వారికి మొదట మరియు ద్వితీయ వివాహములు చూడబడును. స్వయంగా మేమే వచ్చి వధువు లేదా వరుడు యొక్క వివరములు తీసుకుంటాము. ముందుగా ఎటువంటి ఫీజు అవసరం లేదు. షరతులు వర్తిస్తాయి. ఫోన్ : 89776 36485 [V- 10166]

OLD AGE HOME

- డా॥ రాధిక గోల్డ్ ఏజ్ హోమ్స్ : వృద్ధులకు, మంచాన ఉన్నవారికి వైద్యచికిత్స, 24 గంటలు డాక్టర్స్, నర్సస్, ఆయా, వసతి మరియు భోజన సదుపాయం. గోపాలపట్నం- విశాఖ. ఫోన్ : 93921 74471 / 72 [V- 1734]
- Elder Home గాజువాక & అక్కయ్యపాలెం వృద్ధుల ఆశ్రమం. వృద్ధులకు మంచాన వున్న వారికి మంచి వాతావరణం, ఆరోగ్యకరమైన భోజనం 24 గం॥ వైద్యసేవలు. హోమ్‌కేర్ సర్వీస్ కలదు. ఫోన్ : 87904 49799, 90103 92178 [V- 775151]

PEST CONTROL

- చెదల నివారణ, బొద్దింక, German Technology. 5 years Warranty. ఫోన్ : 86882 02678 [V- 776968]

SEPTIC TANK CLEAN

- లోవ సెప్టిక్ క్లీన్ హైటెక్ మిషన్‌తో అతితక్కువ ఖర్చుతో ఇరుగు పొరుగు వారికి ఎటువంటి దుర్వాసన లేకుండా క్లీన్ & పైప్ జామ్స్ క్లీన్ చేయబడును. ఫోన్ : 99122 86863, 82474 48219. [V-1730]
- విజయ్ సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ హైటెక్ మిషన్‌తో ఇరుగుపొరుగు వారికి ఎలాంటి దుర్వాసన లేకుండా 5 ని॥ల్లో క్లీన్ చేయబడును. ఫోన్ : 93931 55552, 96765 57552 [V-1729]

తాజా వార్తల కోసం లాగాన్ అవ్వండి www.sakshi.com

Wanted

- Wanted Female Bank Staff for operations manager, Receptionist computer Operator, Digital marketing manager, Qlf : Degree, B.Tech, MBA, in any Stream Age : 19 to 25 Years, Sal : 15k to 20k Freshers can also apply & Wanted Tution Teacher for 4th Std. KID. FREE TRAINING & JOB, FREE FOOD & ACCOMMODITION. will be provide. Ph : 79977 85444 [V-776997]
- రామాటాకీస్ ఏరియా ఆఫీస్‌లో పనిచేయుటకు డెలివరీ బాయ్స్ - 5 కావలెను. జీతం : 12వేలు - 15 వేలు బైక్ ఉన్నవారికి ప్రాధాన్యత. ఫోన్ : 81253 60910 [V- 776991]
- NRI తల్లిదండ్రులను, వృద్ధులను వారి ఇంటి వద్దనే ఉండి చూసుకొనుటకు, ఆయాలు, కేర్‌టేకర్స్ M/F హెల్పర్లు కావలెను. Salary 14-20K వసతి + భోజనం కలదు. ✆ 91608 35559, 78158 35561 [B-834]
- ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586 [G-781802]
- EXP. Principal, Physics, Chemistry, Zoology Faculty & Marketing Pro's for Junior College Work Near Anakapalli dist. Ph : 72889 33555 [V-775044]
- Construction & Consultants కంపెనీలో పనిచేయుటకు (PA to MD) హౌస్ కీపింగ్ కావలెను. సాలరీ : అర్హత బట్టి. (Only Females). ఫోన్ : 97045 38022 [V-778123]
- Wanted Salesman and supervisor in Exclusive Furniture Showroom. Must able to speak Hindi, Telugu, English. contact : 77320 69345 [V- 10167]
- Wanted Front Office Executive Contact : Hotel Five Elements, waltair Main Road, Nr. Care Hospital. Ph : 63034 58812, 0891-6666116 [V- 609]
- Wanted Dvriver : ఫర్నిచర్ డెలివరి ఆటో నడుపుటకు డ్రైవర్ + హెల్పర్ కావలెను. ఫోన్ : 77320 69345 [V- 10168]
- Office Asst. & Sales Engg / Executive & Industrial Hydraulics Technician. Cont : 98486 06927 / 94926 46009 [V- 776993]
- ప్రముఖ కార్పొరేట్ సంస్థ యందు పనిచేయుటకు మేనేజర్స్ కావలెను. హౌస్‌వైఫ్స్, Rtd., VRS, టీచర్స్ (M/F) కావలెను. F/P టైం శాలరీ & ఇన్సెంటివ్స్ కలవు. సంప్ర : 77023 85900 [V-2150]
- ఇంట్లో పనులు మరియు ఆఫీస్‌లో శుభ్రం పనులు చేయుటకు ఆడ పని మనిషి కావలెను. ఫోన్ : 94400 43100 [V- 10175]
- Wanted Warden for Intermediate Boys Hostel at Dwarakanagar. Contact : 91009 64280 [V- 776974]
- Wanted pre-primary & primary (1 to 5th) (E.M) Teachers. Sal : 10,000/- to 15,000/- Cont : Sri Gayatri Vidyanilayam, Behind RTC Depot, Maddilapalem. Ph : 92466 12798, 92467 42789 [V- 36451]
- UPVC, కిటికీలు టేకు కర్ర, మాములు కర్ర తలుపులు ద్వారబంధాలు తయారుచేసే వర్కర్స్ కావలెను. ఫోన్ : 83098 35958, 95050 33348 [V-776988]
- Wanted Female Subject Teachers Telugu, Hindi, English, Maths, Social & Science, P.E.T for Clases 4th to 7th Std. Old Post Office, Cont : 95811 26947 [V-775100]
- Q Path Labs Vsp. Bikers : Qlf : SSC, Exp : 1-2 Years, Medical Lab. Sal : 8,000/- to 10000/- + Driving Lecience & Two Wheeler Must. Cont : 92810 09677, Mail : hr@qpathlabs.com [V- 775098]
- Q Path Labs Vsp. Front Office Executives. Qlf : Any Degree, Exp : 1-2 Years. Hospital / Labs. Sal : 10000/- to 12000/-, Negotioble. Cont : 92810 09677, Mail : hr@qpathlabs.com [V- 775096]
- Q Path Labs Vsp. Required Marketing Executives. Qlf : Any Degree, Exp : 1-2 Years. Perferable in Medical Lab. Sal : 15000/- TA+DA. Cont : 92810 09677, Mail : hr@qpathlabs.com [V- 775097]
- గోపాలపట్నం, మధురవాడలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, లేడీ హౌస్‌కీపింగ్ కావలెను. జీతం: 15 వేలు వరకు. సంప్ర: 97057 67888, 97051 56333 [V-1731]
- విశాఖ జగదాంబ జంక్షన్ దగ్గరలో ఉన్న ట్రాన్స్‌పోర్ట్ కంపెనీలో పనిచేయుటకు కంప్యూటర్ నాలెడ్జ్ కలిగివున్న మేల్ స్టాఫ్ కావలెను. ఫోన్ : 90309 03331 [V-1733]
- Wanted Grinders to work at Bhel BHPV, Visakhapatnam on Contract basic. Ph : 88859 19141, 63052 24155, 90302 23864 [V-775045]
- లేడీస్ టైలర్ కావలెను : విశాఖ NAD నందు నూతనంగా ప్రారంభిస్తున్న మా లేడీస్ బట్టల షాపు నందు సొంత మిషను కలిగిన వారు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత. ఫోన్ : 70133 13086 [V-775042]
- విశాఖపట్నం నందు లాడ్జిలో పనిచేయుటకు బెల్‌బాయ్స్ (M) కావలెను. జీతం : 7,000/- ఫోన్ : 92462 34599 [V- 2160]
- ప్రముఖ కార్పొరేట్ సంస్థ యందు పనిచేయుటకు మేనేజర్స్ కావలెను. M/F హౌస్‌వైఫ్స్, Rtd., VRS, టీచర్స్ కావలెను. F/P టైం శాలరీ & ఇన్సెంటివ్ కలవు. సంప్ర : P.Sridevi - 94925 75803 [V- 2138]
- Wanted Sales Person, Store Manager Whole Sale Shop, Poorna Market. Ph : 99669 66099, 77604 29989 [V- 10165]
- Wanted Marketing Executive Exp. 5 Years & Office Boys, Driver Exp. 7 Years Receptionist cum Accountant Office : Near Jagadamba. Ph : 90323 25999 [V- 10123]
- విజయవాడలో A/c & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/c టెక్నీషియన్స్-3, డోస్ట్ డ్రైవర్-3, హెల్పర్లు-5, జీతం: 18-25,000 ట్రైనింగ్/భోజనం/వసతి ఫ్రీ ✆ 90300 44646 [B-1226251]
- ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ J Group కంపెనీ హైదరాబాద్‌లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువకులు కావలెను. Age: 18 to 30, సాలరీ: 14,000/- to 40,000/-+ కమీషన్. Qualification: 10th, Inter, Degree. ఫోన్ : 96666 10433. [HA-741]
- Wanted Business Partner World History Talent Museum Readymade Ladies&Gents All Variety Wholesale& Retail. email:deepmasterdesigner@gmail.com www.limcarecordmasterdesigner.business.site Ph: 7989454278, 8886465566 [H-792828]
- త్రివేణి హోం కేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్లను చూసుకొనడానికి వర్కర్స్ / నర్సులు కావలెను.ఫ్రీవసతి+భోజనం.జీ:20K. ఏజెంట్స్ కమీషన్ 5K, Ph: 9848597888 [H-786834]
- వెంటనే కావలెను. మేనేజర్లు - 2, PRO-1, పర్సనల్ అసిస్టెంట్ -2, డ్రైవర్లు -2, వంట మనిషి-2 (M-1, F-1), పని మనుషులు -2 ✆ : 76800 32459 [R-4998]

రియల్టీ సమాచారం కొరకు లాగాన్ కండి www.sakshi.com

ప్రకటన గోరంత! స్పందన కొండంత!! సాక్షి క్లాసిఫైడ్స్ లలితానగర్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం - 16.

అద్దెకు, అమ్మకం, రియల్ ఎస్టేట్, ఫర్నిచర్స్, ఆటోమొబైల్స్, కంప్యూటర్స్, సర్వీసెస్, కావలెను

అనకాపల్లి	: 9010546644
యలమంచిలి	: 9951602901
చోడవరం	: 9010210265
నర్సీపట్నం	: 9010234557
పాడేరు	: 9010973030

విశాఖపట్నం, అనకాపల్లి + అల్లూరి జిల్లా నాలుగు లైన్లు రూ.475/- అదనపు లైను రూ.100/- + 5% జి.ఎస్.టి. అదనం

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

క్లుప్తంగా

నేడు వాకర్స్‌క్లబ్ సర్వసభ్య సమావేశం

అనకాపల్లిటౌన్: స్థానిక జార్జిక్లబ్ ఆవరణలో ఆదివారం ఉదయం 7 గంటలకు వాకర్స్‌క్లబ్ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్టు క్లబ్ సభ్యులు శనివారం తెలిపారు. క్యాన్సర్ వ్యాధిపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై డాక్టర్ విద్యాసాగర్ సలహాలు,సూచనలు అంది స్తారని వారు తెలిపారు.

13,14 తేదీల్లో స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు

అనకాపల్లిటౌన్: జిల్లాలోని అన్ని మండలాల్లో ఈనెల 13,14 తేదీల్లో స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించనున్నట్టు ఎంఈవో దివాకర్ శనివారం తెలిపారు. డీఈవో లింగేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు తెలుగు, ఇంగ్లిష్, గణితం, సైన్స్, సోషల్ సబ్జెక్టులపై ఈ సమావేశాలు నిర్వహించనున్నామని ఆయన చెప్పారు.

బెనర్జీ మాష్టారు మృతికి సంతాపం


బెనర్జీ రావు (ఫైల్)

అనకాపల్లిటౌన్: విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు కర్రి బెనర్జీ రావు(78) అనారోగ్యంతో శనివారం మృతిచెందారు. ఆయన జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిల్లో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులందుకున్నారు. పెద్ద కుమారుడు తెలంగాణ రాష్ట్రంలో డీఎస్పీగా విధులు నిర్వహిస్తుండగా చిన్నకుమారుడు ఓ ప్రైవేటుకంపెనీలో పనిచేస్తున్నారు. భార్య లీలావతి ఉన్నారు. ఆయన మృతికి పలువురు సంతాపం తెలిపారు.

జీవాలకు పీపీఆర్ వ్యాధి నివారణ టీకాలు


ఎం. అలమండలో మేకలకు టీకాలు వేస్తున్న పశు వైద్య సిబ్బంది

దేవరాపల్లి: గొర్రెలు, మేకలలో పారుడు వ్యాధి నివారణకు పీపీఆర్ టీకా కార్యక్రమం మండల వ్యాప్తంగా శరవేగంగా కొనసాగుతోంది. దేవరాపల్లి, ఎం. అలమండ, మామిడిపల్లి పశు వైద్యులు ఎస్. అలేఖ్య, కె. మంజుషారాణి, జి.ప్రియాంక పర్యవేక్షణలో నాలుగు నెలలు వయసు దాటిన గొర్రెలు, మేకలకు ఈ టీకాలు వేస్తున్నారు. ప్రమాదకర పారుడు వ్యాధి బారిన పడి జీవాలు ప్రాణాలు కోల్పోకుండా ముందస్తు జాగ్రత్త చర్యలో భాగంగా టీకాలు వేస్తున్నామని వారు తెలిపారు.

బెల్లం ధరలు



అనకాపల్లి మార్కెట్‌కు శనివారం 8,236 బెల్లం దిమ్మలు వచ్చాయి.

దిమ్మల రకం	కనిష్ట ధర	గరిష్ట ధర
స్పెషల్	3,790	4,100
మొదటి రకం	3,350	3,660
రెండో రకం	3,060	3,460
మూడో రకం	2,900	3,080

అనకాపల్లి సినిమాలు

పాప్‌కార్న్	- రాజా
వేద	-సత్యనారాయణ స్క్రీన్-1
అమిగోస్	-సత్యనారాయణ స్క్రీన్-2
18 పేజెస్	-షిర్డిసాయి
పఠాన్	-పర్తిసాయి
వీరసింహారెడ్డి	-వెంకటేశ్వర
చడ్డీగ్యాంగ్ (ఉదయం, మధ్యాహ్నం)	- శ్రీసత్య
వారసుడు (ఫస్ట్ షో, సెకండ్ షో)	- శ్రీసత్య
వాల్తేరు వీరయ్య	- రామచంద్ర

రక్త నిల్వలు

అనకాపల్లిటౌన్: ఎన్టీఆర్ వైద్యాలయ రక్తనిధి కేంద్రంలో 110 యూనిట్ల రక్తం నిల్వ ఉంది. ఏ పాజిటివ్-8 యూనిట్లు, బి పాజిటివ్-55 యూనిట్లు, బి నెగిటివ్-1 యూనిట్, ఒ పాజిటివ్ 43 యూనిట్లు, ఒ నెగిటివ్-1 యూనిట్, ఏబీ పాజిటివ్ -2 యూనిట్ల శుద్ధి చేసిన రక్తం నిల్వ ఉంది. అవసరమైన వారు వైద్యాలయ బ్లడ్‌బ్యాంకు ప్రతినిధి గంగయ్య(ఫోన్ నంబర్ 9848418400)ను సంప్రదించవచ్చు.

గ్యాస్ సమాచారం

అనకాపల్లిటౌన్: ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ ద్వారా శనివారం 367 మంది గ్యాస్ బుక్ చేసుకున్నారు. గతంలో బుక్ చేసుకున్న 325 మందికి సిలిండర్లు సరఫరా చేశారు. వివరాలకు ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ (ఫోన్‌నంబర్ 9441108144)ని సంప్రదించవచ్చు.

సాక్షి
మీరు సాక్షి చందాదారులుగా చేరదలుచుకున్నారా!
లేదా మీకు పేపరు అందటంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయా!
సంప్రదించవలసిన నెంబరు
9966329167, 9912440601

చకచకా..

- జగనన్న లేఅవుట్లలో శరవేగంగా ఇళ్ల నిర్మాణాలు
- మార్చి నాటికి పూర్తి చేసేందుకు చర్యలు


జగనన్న లేఅవుట్ వద్ద ఏర్పాటుచేస్తున్న విద్యుత్ స్తంభాలు


హంగులతో నూతన గృహం


శంకరం లేఅవుట్‌లో నిర్మిస్తున్న ఇళ్లు

తుమ్మపాల: నవరత్నాలు – పేదలందరికీ ఇళ్ల పథకం కింద నిర్మిస్తున్న గృహ నిర్మాణాలు చకచకా సాగుతున్నాయి. అనకాపల్లి మండలంలోని 31 గ్రామ పంచాయతీల్లో 48 జగనన్న లేఅవుట్‌లను ఏర్పాటు చేశారు. ప్రభుత్వ స్థలాలు లేని కొన్ని చోట్ల ప్రైవేటు భూములు కొనుగోలు చేసి పేదలకు అందజేశారు. మొత్తం 3,389 గృహాలు మంజూరు చేశారు. ఇప్పటి వరకు దాదాపు 2,500 ఇళ్ల నిర్మాణాలు వివిధ దశల్లో ఉండగా, వీటిలో ఐదు వందల ఇళ్లకు శ్లాబులు పూర్తయ్యాయి. ఇప్పటికే రెండు వందల మంది గృహ ప్రవేశాలు చేశారు.

మౌలిక సౌకర్యాలు

వైఎస్సార్ జగనన్న లేఅవుట్లలో పూర్తిస్థాయిలో మౌలిక సౌకర్యాలు కల్పిస్తున్నారు. రోడ్లు, విద్యుత్, తాగునీరు, డ్రైనేజీ తదితర సౌకర్యాల ఏర్పాటుకు ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. ఆయా శాఖల అధికారులు క్రమపద్ధతిలో అభివృద్ధి పనులు చేపడుతున్నారు. గృహ నిర్మాణ పనుల కోసం ఇప్పటికే అన్ని గ్రామాల్లో లేఅవుట్ల వద్ద బోర్లు వేశారు. నిర్మాణపనులు ప్రారంభించిన ప్రతీ ఇంటి వద్ద కుళాయి ఏర్పాటుచేశారు. దాదాపు 10 లేఅవుట్లలో విద్యుత్ సదుపాయం కల్పించారు. మార్చినాటికి పూర్తిస్థాయిలో విద్యుత్ కల్పించనున్నారు. అధికార యంత్రాంగం రోడ్ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేసింది.

మార్చి నాటికి పూర్తి చేసేలా చర్యలు

జగనన్న కాలనీల్లో గృహ నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయి. మార్చి నాటికి పూర్తి చేసేలా చర్యలు చేపట్టాం. నిర్మాణాలు ప్రారంభించిన లబ్ధిదారులకు వెంటనే పేమెంట్ చెల్లిస్తున్నాం. ఇనుము, సిమెంట్, ఇసుకతో పాటు తలుపులు, కిటికీలకు కలపను కూడా ప్రభుత్వం అందిస్తోంది. నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయి.

– టి.యుగంధర్, ఏఈ, గృహనిర్మాణశాఖ

ఘనంగా గౌరమ్మ ఉత్సవం


కశింకోట వీధుల్లో రథంపై గౌరమ్మ ఊరేగింపు


గౌరమ్మ దర్శనం కోసం బారులు తీరిన ప్రజలు


ఉత్సవంలో పువ్వుల గుత్తులను కొనుగోలు చేస్తున్న మహిళలు


విద్యుత్ దీపాలతో ఏర్పాటు చేసిన ముఖద్వారం

కశింకోట: స్థానిక డీపీఎస్ జిల్లా పరిషత్ హైస్కూలు వద్ద వెలసి ఉన్న గౌరీపరమేశ్వరుల(గౌరమ్మ) ఉత్సవాన్ని శనివారం వైభవంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ అనకాపల్లి పార్లమెంటరీ పరిశీలకుడు దాడి రత్నాకర్, అచ్యుత దంపతులు రథాన్ని లాగి ఉత్సవ ఊరేగింపును ప్రారంభించారు. ఈసందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. అంతకు ముందు పలువురు ప్రముఖులు వేర్వేరుగా గౌరమ్మను దర్శించుకున్నారు. ఎంపీ భీశెట్టి వెంకటసత్యవతి, ఆమె భర్త విష్ణుమూర్తి గౌరమ్మను దర్శించుకుని పూజలు చేశారు. వైస్ ఎంపీపీ పెంటకోట జ్యోతి తదితరులు పాల్గొన్నారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాడి వీరభద్రరావు, వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి మళ్ల బుల్లిబాబు అమ్మవారిని వేర్వేరుగా దర్శించుకున్నారు. వీరిని ఉత్సవ కమిటీ సభ్యులు దుశ్శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. మాజీ ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ, మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీశ్వరరావు, సీఐ రవికుమార్, ఎస్‌ఐ ఎ.ఆదినారాయణరెడ్డి తదితరులు గౌరమ్మకు పూజలు చేశారు. అమ్మ వారి ఊరేగింపు గ్రామ ప్రధాన వీధుల మీదుగా సాగింది. దారి పొడవునా ప్రజలు రథం ముందు బారులు తీరి గౌరమ్మకు పూజలు చేశారు. స్థానికులు అమ్మ వారి రథాన్ని దారి పొడవునా భక్తి పారవశ్యంతో లాగి తన్మయం చెందారు. ఉత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలంకరణ ఆకట్టుకుంది. ఉత్సవంలో ఆట వస్తువులు, అలంకరణ వస్తువులు, పాత్రలు, బొమ్మల అమ్మకాలు జోరుగా సాగాయి. పెద్ద ఎత్తున బాణ సంచాల్చారు. డ్యాన్స్ బేబీ డ్యాన్స్, బుర్ర కథ తదితర సాంస్కృతిక ప్రదర్శించారు.ఉత్సవ కమిటీ ప్రతినిధులు వేగి గోపీకృష్ణ, పెంటకోట రాము, వేగి దొరబాబు, భీశెట్టి ఆనంద్, వేగి వెంకటరావు, దాడి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఘంటసాలకు ఘన నివాళి


వృద్ధురాలికి వస్త్రాలు అందజేస్తున్న నాగభూషణం

అనకాపల్లిటౌన్: ఘంటసాల స్వాతంత్ర్య సమర యోధుడని సిద్ధార్థసోషల్ సర్వీస్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు బల్లా నాగభూషణం అన్నారు. స్థానిక అసోసియేషన్ కార్యాలయంలో శనివారం ఘంటసాల వెంకటేశ్వరరావు 49వవర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నాగభూషణం మాట్లాడారు. 25 మంది వృద్ధులకు వస్త్రాలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు వినకోట నీలోష్‌గుప్త, ఉజ్జి సత్యనారాయణ, రొబ్బి మల్లేశ్వరరావు, పట్నాల కృష్ణమోహన్, రొబ్బి చంద్రరావు, నాగకూర్ పాల్గొన్నారు.

కారు బోల్తా..


అదుపు తప్పి బోల్తాపడిన కారు

ఎస్.రాయవరం : పెనుగొల్లు సమీపంలో జాతీయ రహదారిపై కారు అదుపు తప్పి బోల్తాపడిన ఘటనలో ముగ్గురు స్వల్పంగా గాయపడ్డారు. అన్నవరం విశాఖపట్నం వెళుతున్న కారు ఈ ప్రమాదానికి గురైంది. కారు బోల్తా పడిన సమయంలో ముగ్గురు వ్యక్తులు ప్రయాణిస్తున్నట్టు ఎస్.రాయవరం పోలీసులు చెప్పారు.

ఇసుక లారీ సీజ్ : ఒకరి అరెస్టు

చోడవరం రూరల్: అక్రమంగా ఇసుకను తరలిస్తున్న లారీని సీజ్ చేసి డ్రైవర్‌ను అరెస్టు చేసినట్టు ఎస్‌ఐ బి.అప్పలనాయుడు తెలిపారు. శనివారం గజపతినగరం వద్ద శారదా నది నుంచి లారీలో ఇసుకను తరలిస్తుండగా సిబ్బందితో దాడి చేసి పట్టుకున్నామన్నారు. దుడ్డుపాలెం గ్రామానికి చెందిన కొల్లి గణేష్ (26)ను అదుపులోకి తీసుకుని ఇసుక లారీని సీజ్ చేసి కేసు నమోదు చేశామన్నారు.

కమ్మేసిన పొగమంచు


పొగమంచులో శారదానది


మంచు తెరల మధ్య సూర్యుడు


శారదానది బ్రిడ్జిపై లైట్లు వేసుకొని ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులు

కశింకోట: దట్టంగా కురిసిన పొగమంచుతో కశింకోట ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. శనివారం ఉదయం 8 గంటల వరకు మంచు తెరలు వీడకపోవడంతో రహదారులు కానరాక భయం భయంగా రాకపోకలు సాగించారు. ఇక్కడి శారదానది అవతల పొలాలకు వెళ్లడానికి తీవ్ర ఇక్కట్లకు గురయ్యారు. దోనెల సహాయంతో నదిని దాటడానికి ప్రయత్నించగా, దట్టమైన మంచు వల్ల అవతల ఒడ్డు కానరాక అటూ ఇటూ నదిలో దూరంగా వెళ్లిపోవాల్సి రావడంతో రైతులు భయాందోళన చెందారు. కొంత సేపటికి ఏదో విధంగా ఒడ్డుకు చేరారు. ఇలా గతంలో ఎప్పుడూ జరగలేదని వాపోయారు. ఉదయం 8 గంటల తర్వాత సూర్య కిరణాలు ప్రసరించడంతో మంచు తెరలు తొలగడంతో ఊపిరి పీల్చుకున్నారు.

అనకాపల్లి టౌన్: అనకాపల్లి పట్టణాన్ని శనివారం ఉదయం పొగమంచు కమ్మేసింది. ఉదయం 7 గంటలైనా సూర్యుడు మబ్బులచాటు నుంచి బయటకు రాలేదు. మంచు కారణంగా వాహనచోదకులు ఇబ్బందులకు గురయ్యారు. భారీ వాహనాలతోపాటు ద్విచక్రవాహనదారులు లైట్లు వేసుకుని ప్రయాణించాల్సి వచ్చింది.

ఘనంగా ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్ట

- కార్యక్రమానికి హాజరైన ప్రజాప్రతినిధులు
- భక్తిశ్రద్ధలతో స్వామివారికి ప్రత్యేక పూజలు


ధ్వజ స్తంభం పూజల్లో పాల్గొన్న మళ్ల ప్రకాష్ శివాజీ, సరిత దంపతులు


ధ్వజస్తంభం ప్రతిష్ఠ చేస్తున్న ప్రజలు

యలమంచిలి : యలమంచిలి మున్సిపాలిటీ పరిధి సోమలింగపాలెం గ్రామంలో రాజరాజేశ్వరిస్వామి వారి ఆలయంలో ధ్వజస్తంభం ప్రతిష్ఠ శనివారం ఘనంగా జరిగింది. గ్రామానికి చెందిన మళ్ల మహర ప్రకాష్ శివాజీ, సరిత దంపతులతో ధ్వజ స్తంభం ప్రతిష్ఠ జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలో భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి, డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమార్‌వర్మ, స్థానిక కౌన్సిలర్ కర్రి లక్ష్మి ముఖ్య అతిథులుగా విచ్చేసి స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ ధ్వజస్తంభం ప్రతిష్ఠకు చుట్టు పక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలు భక్తులు వచ్చి స్వామి వారిని దర్శించుకొని ప్రసాదాలు స్వీకరించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పట్టణ సచివాలయ కన్వీనర్ కర్రి శివ, కౌన్సిలర్ హరినాథ్, మళ్ల వారి కుటుంబ సభ్యులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గోవింద్ అయ్యలు నాయుడు పాల్గొన్నారు.

నేటి నుంచి బాల్ బ్యాడ్మింటన్ పోటీలు


పోటీలకు సిద్ధమవుతున్న క్రీడామైదానం

అచ్యుతాపురం(అనకాపల్లి): అచ్యుతాపురం మండలంలోని నునపర్తిలో ఈ నెల 12 నుంచి ఉత్తరాంధ్ర స్థాయి వన్ సీనియర్ ఆహ్వానపు స్త్రీ, పురుషుల విభాగంలో బాల్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లు పూర్తి అయ్యాయని బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు గొంప నరసింహనాయుడు తెలిపారు. నునపర్తి శ్రీ నల్లమారమ్మ పండగను పురస్కరించుకొని ఈ పోటీలు నిర్వహించనున్నారు. పురుషుల విభాగంలో శ్రీకాకుళం, విజయనగరం, స్టీల్‌ప్లాంట్, ఆంధ్ర యూనివర్సిటీ, నునపర్తి, రైల్వే జట్లు, బీహెచ్‌పీవీ, టి.అర్జాపురం, వాడచీపురుపల్లి, యలమంచిలి, నడుపూరు, నెల్లిముక్కు, స్త్రీల విభాగంలో విజయనగరం, శ్రీకాకుళం, వాడచీపురుపల్లి, నునపర్తి జట్లు పాల్గొంటాయని నిర్వాహకులు తెలిపారు.

బెంచీల వితరణ


దాతలు ఇచ్చిన బెంచీలను ప్రారంభించిన జడ్జిలు

చోడవరం రూరల్: స్థానిక కోర్టుల సముదాయంలో కక్షిదారులు సేద తీరడానికి వీలుగా వాకర్స్ క్లబ్ సభ్యులు సిమెంట్ బెంచీలను వితరణగా అందజేశారు. శనివారం కోర్టు ఆవరణలో సీనియర్ సివిల్ జడ్జి సత్తి అరుణశ్రీ, జూనియర్ సివిల్‌జడ్జి డి.ఉమాదేవి ప్రారంభించారు. ఎస్ఎస్ షాపింగ్ మాల్ అధిపతి పి.ఎస్.కె.గుప్తా, దుర్గావిలాస్ యజ మాని తుమ్మల కృష్ణారావుల ఆర్థిక సాయంతో సమకూర్చారు.

ఏళ్ల నాటి సమస్యకు పరిష్కారం


రక్షిత నీటి పథకం ట్యాంకు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న వైస్ ఎంపీపీ సీతారామరాజు

కోటవురట్ల : ఆ గ్రామంలో ఎన్నో ఏళ్లుగా ఉన్న సమస్యకు పరిష్కారం లభించిన వేళ గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. నీలిగుంట గ్రామంలో గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేసిన సమస్యను వైఎస్సార్ సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి ఆర్.ఎస్.సీతారామరాజు చొరవతో ఎమ్మెల్యే గొల్ల బాబూరావు పరిష్కరించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గ్రామస్తులు విన్నవించిన సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే చర్యలు తీసుకున్నారు. ఫలితంగా శ్మశాన వాటికలో చేతిబోరు ఏర్పాటు చేశారు. రక్షిత మంచినీటి పథకాన్ని మంజూరు చేశారు. దాంతో శనివారం కొత్త బోరును వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి, వైస్ ఎంపీపీ సీతారామరాజు ప్రారంభించారు. రక్షిత మంచినీటి పథకం ట్యాంకు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కన్నంరెడ్డి వరహాలబాబు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

కేసుల పరిష్కారమే లోక్ అదాలత్ లక్ష్యం

- చోడవరం సీనియర్ సివిల్ జడ్జి అరుణశ్రీ


మాట్లాడుతున్న సీనియర్ జడ్జి అరుణశ్రీ


హాజరైన పోలీస్ సిబ్బంది, కక్షిదారులు

చోడవరం రూరల్: లోక్ అదాలత్‌లో ఉభయ పక్షాలూ రాజీ పడితే హైకోర్టులో అప్పీలు చేయడానికి అవకాశం ఉండదని చోడవరం సీనియర్ సివిల్ జడ్జి సత్తి అరుణశ్రీ స్పష్టం చేశారు. శనివారం స్థానిక కోర్టుల సముదాయంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ప్రధాన వక్తగా సీనియర్ సివిల్ జడ్జి అరుణశ్రీ ప్రసంగించారు. ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరిగే బదులు ఇరువర్గాలు అంగీకారానికి వచ్చి లోక్ అదాలత్‌లో రాజీపడడం మేలన్నారు. లోక్ అదాలత్‌లో పరిష్కారమే అంతిమమని, దీనికి తిరుగులేదని తెలిపారు. అదనపు జూనియర్ సివిల్ జడ్జి డి.ఉమాదేవి మాట్లాడుతూ అనవసర పట్టింపులతో కేసులను కొనసాగించుకోవడం ఇరువర్గాల వారికి కాలయాపన, ఖర్చు వృథా అన్నారు. కొత్తకోట సీఐ సయ్యద్ ఇలియాస్ మహమ్మద్ మాట్లాడుతూ అవకాశం ఉన్నంత మేరకు రాజీ పడదగ్గ కేసులను లోక్ అదాలత్‌లో పరిష్కరించడానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. చోడవరం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పోతల ప్రకాశరావు మాట్లాడుతూ లోక్ అదాలత్ ద్వారా కేసుల పరిష్కారానికి తమ బార్ సభ్యులు ఇరు వర్గాలను ఒప్పించడంలో చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్టు తెలిపారు. పోలీసు సిబ్బందితోపాటు, కక్షిదారులు పాల్గొన్నారు.

1,404 కేసుల పరిష్కారం..

స్థానిక కోర్టుల సముదాయంలో శనివారం నిర్వహించిన మెగా లోక్ అదాలత్‌లో భారీగా కేసులు పరిష్కారమయ్యాయి. రాజీపడదగ్గ కేసుల్లో సివిల్, క్రిమినల్, ఇతర కేసులు 1,620 గుర్తించారు. వీటిలో లోక్ అదాలత్ చైర్‌పర్సన్, సీనియర్ సివిల్ జడ్జి అరుణశ్రీ 1,462 కేసులను రిఫర్ చేశారు. 1,404 కేసులు పరిష్కరించినట్లు కోర్టు వర్గాలు తెలిపాయి. వీటిలో క్రిమినల్ కేసులు అత్యధికంగా 1,320, ప్రీ లిటిగేషన్ కేసులు 67, సివిల్ కేసులు 17 ఉన్నాయి.

నర్సీపట్నంలో..

నర్సీపట్నం: కక్షిదారులు ఆమోద యోగ్యంతో కేసులు పరిష్కరించుకోవటం ద్వారా ఇరు వర్గాలకు మేలు చేకూరుతుందని మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి టి.లీలావతి అన్నారు. స్థానిక కోర్టు సముదాయంలో శనివారం నిర్వహించిన లోక్ అదాలత్‌లో 1,026 కేసులను పరిష్కరించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరగకుండా రాజీమార్గం ద్వారా కేసులు పరిష్కరించుకోవడానికి లోక్ అదాలత్ ఎంతో దోహదపడుతుందన్నారు. అదనపు జూనియర్ సివిల్ జడ్జి మధుసూదన్‌రావు పాల్గొన్నారు.

లారీ బోల్తా : ఇద్దరికి గాయాలు


యలమంచిలి పురుషోత్తపురం సమీపంలో బోల్తాపడిన లారీ

యలమంచిలి : యలమంచిలి మండలం పురుషోత్తపురం సమీపంలో శనివారం లారీ అదుపు తప్పి బోల్తా పడింది. రూరల్ ఎస్‌ఐ సన్నిబాబు తెలిపిన వివరాలు ప్రకారం తుని నుంచి విశాఖపట్నం వెళుతున్న లారీ యలమంచిలి మండలం పురుషోత్తపురం హైవే సమీపంలో రోడ్డు పక్కన కాలువలో అదుపు తప్పి పడిపోయిందని ఈ ప్రమాదంలో డ్రైవర్, క్లీనర్‌లకు స్వల్ప గాయాలయ్యాయని ఎస్‌ఐ తెలిపారు. ఈ ప్రమాదంపై ఎటువంటి ఫిర్యాదు అందలేదన్నారు. ఈ ఘటనలో లారీ దెబ్బతినగా,పెద్ద ప్రమాదం తప్పిందని అతి వేగమే ప్రమాదానికి కారణమని ఎస్‌ఐ పేర్కొన్నారు.

డ్రైవర్‌కు గాయాలు

ఎస్.రాయవరం : అడ్డురోడ్డు సమీపంలో జాతీయ రహదారిపై లారీ బోల్తా పడి డ్రైవర్‌కి స్వల్ప గాయాలయ్యాయి. యలమంచిలి నుంచి తుని వైపు వెళ్లే లారీ అడ్డురోడ్డు సమీపంలో పెద్ద మదుం వద్ద అదుపుతప్పి బోల్తాపడింది. అయితే డ్రైవర్ చాకచక్యంగా తప్పించుకోవడంతో స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. ఎస్.రాయవరం పోలీసులు కేసు నమోదు చేశారు.


రోడ్డు పక్కన బోల్తా పడిన లారీ

గడ్డివాముల దగ్ధం


మంటలార్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

రావికమతం: కొత్తకోటలో గట్టా చంద్రయ్య, బుర్రయ్య, నానాజీ అనే రైతులకు చెందిన గడ్డివాములు (వరిగడ్డి కుప్పలు) శనివారం దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదంలో రూ.80 వేల ఆస్తి నష్టం వాటిల్లింది. స్థానికులు సమాచారం మేరకు రావికమతం అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన వచ్చి మంటలను అదుపు చేశారు. లేకుంటే మరిన్ని కుప్పలు కాలిపోయేవని రైతులు తెలిపారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
అనకాపల్లి :
9010973030, 9010546644
Office mail : sakshiadvtvsp@gmail.com